RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :345 ఆదివారం , ఏప్రిల్ 12 , 2026, పేజీలు -20 వెల :5/-

## దక్షిణాది పై కక్షకట్టిన కేంద్రం

## పూలే జయంతి ఉత్సవాల్లో భట్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోం దన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు .

- మిగతా2లో

## రైతు రుణమాఫీ పై తప్పుడు ప్రచారం వద్దు: హరీశ్ రావు విమర్శలకు మంత్రి తుమ్మల కౌంటర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన రైతు రుణమాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందని, తమ ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో రైతులకు లబ్ధి చేకూరుస్తోందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన... రుణమాఫీ, రైతు భరోసా అంశాలపై మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు.

- మిగతా2లో

## చర్చలు విఫలమైతే ఇరాన్ పై మరిన్ని దాడులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం

- మిగతా2లో

## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

తెలంగాణ పత్రిక ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుటోంది. సంగారెడ్డి

- మిగతా2లో

## వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించు కున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ

- మిగతా2లో

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



పంట కొనుగోలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని

- మిగతా2లో

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళు లర్పించారు. అణచివేత పై తిరుగుబాటు కు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

- మిగతా2లో

## 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం

తెలంగాణ పత్రిక ప్రతినిధి



రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బం దీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమాలు

- మిగతా2లో

## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల

- మిగతా2లో

## జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు పునరాలోచించుకోవాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరాలని తీసు కున్న నిర్ణయం పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఘాటుగా స్పందిం చారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోసిన ఆయన, కేవలం స్థానికం గా ఉన్న చిన్నపాటి

- మిగతా2లో

## చర్చలు విఫలమైతే ఇరాన్ పై మరిన్ని దాడులు

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్‌ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే..ఫేక్ న్యూస్ మీడియాను,పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం

-మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం

-మొదటిపేజీ తరువాయి

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్–అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు,సర్పంచ్‌ల నుంచి సీఎం వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించినట్లు డీజీపీ తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్క జొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు.మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు.పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు.

## జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు పునరాలోచించుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

దశాబ్దాల పాటు కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతిపై అలుపెరగని పోరాటం చేసిన జీవన్ రెడ్డి, ఇప్పుడు అదే కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు ఆయన రాజకీయ స్థాయికి తగవని, నవ్వుల పాలు కావద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇచ్చిందని, కీలక బాధ్యతలు అప్పగించిందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అసంతృప్తి కంటే పార్టీ సిద్ధాంతాలే ముఖ్యమని, ఇన్నేళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. పార్టీ వీడినప్పటికీ ఆయనపై తమకు వ్యక్తిగత గౌరవం ఉందని, అయితే ఇప్పటికైనా తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఆయన కోరారు.

# దక్షిణాది పై కక్షకట్టిన కేంద్రం

-మొదటిపేజీ తరువాయి

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.

## రైతు రుణమాఫీపై తప్పుడు ప్రచారం వద్దు: హరీశ్ రావు విమర్శలకు మంత్రి తుమ్మల కౌంటర్

-మొదటిపేజీ తరువాయి

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన రైతు రుణమాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందని, తమ ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో రైతులకు లబ్ధి చేకూరుస్తోందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన... రుణమాఫీ, రైతు భరోసా అంశాలపై మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 లక్షల మంది రైతులకు, ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేశామని ఆయన వివరించారు. సుమారు 40 బ్యాంకులు అందించిన డేటా ఆధారంగా అర్హులైన ప్రతి రైతుకూ ఈ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నామని తుమ్మల క్లారిటీ ఇచ్చారు. ఆర్థికంగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు నిధుల విడుదల కోసం రైతులు నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని, కానీ తమ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిందని తెలిపారు. రెండు పంటల కాలంలోనే రైతుల సంక్షేమం కోసం దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత తమకే దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రైతులకు ఈ స్థాయిలో మేలు చేస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందేమో హరీశ్ రావు సమాధానం చెప్పాలని తుమ్మల సవాల్ విసిరారు. నిరాధారమైన ఆరోపణలతో రైతులను తప్పుదోవ పట్టించవద్దని ఆయన ప్రతిపక్ష నేతలకు హితవు పలికారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుటోంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు వెలిశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టింది. 863 ఎకరాల భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇక్కడ యథాతథ స్థితిని కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోకుండా నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని తొలగిస్తోంది. ఐలాపురం తండాలో కానీ, గ్రామంలోని నివాస గృహాల జోలికి కానీ వెళ్లకుండా చర్యలు చేపట్టినట్లు హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. కేవలం అక్రమంగా నిర్మించిన భారీ కట్టడాలు, ఖాళీ స్థలాల స్వాధీనంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. 1998 నుంచి 'స్టేటస్ కో' కొనసాగించాలని కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, వాటిని ఖాతరు చేయకుండా ముఖీమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా నేలమట్టం చేసింది. అలాగే అతని సోదరుడు అజీమ్ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా అధికారులు తొలంచారు. ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే అనేక నివాసాలు వెలిశాయి. మిగిలి ఉన్న 860 ఎకరాల ఖాళీ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్ల పైమాటే ఉందని అంచనా. కూల్చివేతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. హైడ్రా చేపట్టిన ఈ భారీ ఆపరేషన్ వల్ల వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగారు.

# వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

-మొదటిపేజీ తరువాయి

భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతికార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాఫూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

-మొదటిపేజీ తరువాయి

అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝునాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు

-పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఏప్రిల్

పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి



సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండల కేంద్రంలో జరగబోయే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

-మండలంలోని అన్ని గ్రామాల హిందూ కుటుంబాలకు ఆహ్వానం
-హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు చింతకాయల దుర్గేష్ జి

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 11:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం సందర్భంగా ఈ నెల 19న ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాపన్నపేట మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు చింతకాయల దుర్గేష్ జి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దుర్గేష్ జి మాట్లాడుతూ.. హిందూ సమ్మేళనం నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం లక్ష్యంగా ఈ హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా బ్యాతోల్ తిమ్మాయపల్లి శాంతానంద స్వామిజి, వనముల ఓంకార్ జి ఆర్ ఎస్ ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు. వారి ఉపన్యాసాలు హిందూ ధర్మం, సంస్కృతి, సమాజా నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. సమ్మేళనంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పాపన్నపేట మండల కేంద్రంతో పాటు తదితర గ్రామాలనుండి భక్తులు, హిందూ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మేళన సమితి అధ్యక్షుడు చింతకాయల దుర్గేష్, ఉపాధ్యక్షులు మల్లమొల రాజు,జిన్నా గోపాల్, ముని కుమార్,కార్యదర్శులు తోట్ల శివరాములు, లొండ రాజు, పల్లె సంతోష్, కోశాధికారి సాలె దుర్గేష్, సభ్యులు నాయి కోటి నిఖిల్ కుమార్, గడ్డమీది విట్టల్, బోల దుర్గ ప్రసాద్, ఈగ దత్తు, మస్ర శంకర్, పల్లె సాయిబాబా, రాజశేఖర్, కొత్త సాయిబాబా, బద్రి యాదగిరి, రావు గారి సాగర్, గోపికృష్ణ, మనోహర్, సుంకరి దుర్గాప్రసాద్, పుట్టల మల్లేశం, గొర్రె ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు







-450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు.
-జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) కింద పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై జిల్లా యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున సుమారు 1.45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు యత్నించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (టీఎస్పీడీఎస్) కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై సమాచారం అందించేందుకు ముందుకు రావాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం

-సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు.
-వైద్య శాఖకు కలెక్టర్ అంకిత్ అభినందనలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు .గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి, కమ్యూనికేషన్





సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు. ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు . ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపర్డెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా పూలే జయంతి వేడుకలు



ఇల్లంతకుంట ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద లింగాపూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ, అనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే గారికి విద్యాబోధన చేసి, ఆమె ద్వారా నిరుపేద మహిళలకు అక్షరాస్యత కల్పించిన గొప్ప సంస్కర్తగా గుర్తుచేశారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ముస్కాన్‌పేట గ్రామంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, సమానత్వం కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కీర్తి మల్లయ్య, బి టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్, వార్డు సభ్యులు బండారి రాణి రవి, అలాగే సంఘ నాయకులు లక్ష్మణ్, ఎల్లయ్య, నారాయణ, పరుశురాం, రాజయ్య, తిరుపతి, కోనేటి రమేష్, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక డిటి నిజామొద్దీన్ పదోన్నతిపై జగిత్యాల జిల్లాకు తహసిల్దార్ గా బదిలీ

-శుభాకాంక్షలు తెలియజేసిన తోటి ఉద్యోగులు,సిబ్బంది


వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల తహసీల్దార్ కార్యాలయంలో రెండు సంవత్సరాల పైగా నాయబ్ తహసిల్దారుగా, కొంతకాలం ఇంచార్జ్ తహసిల్దారుగా సేవలందించిన సయ్యద్ నిజామొద్దీన్ ఇటీవల ప్రభుత్వం నాయబ్ తహసీల్దార్లకు సీనియార్టీ ఆధారంగా ఇచ్చిన ప్రమోషన్ లిస్టులో డిటి నిజామొద్దీన్ తహసిల్దార్ ప్రమోట్ చేస్తూ, జగిత్యాల జిల్లాకు శుక్రవారం బదిలీ చేశారు. పదోన్నతి పై బదిలీ అయిన డిటి నిజామొద్దీన్ కు తోటి ఉద్యోగులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, పలువురు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

-ఐకెపి ఆధ్వర్యంలో.




పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11.

పోతంగల్ మండలంలోని కోడిచర్ల కొల్లూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధ్యాన కొనుగోలు కేంద్రాలకు ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు పాల్గొని స్థానిక సర్పంచులతో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఉమ్మడి మండలాల ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని రైతులు ధాన్యాన్ని విక్రయించాలన్నారు. దళారులకు నమ్మి ప్రైవేట్ వ్యక్తులకు వడ్లను అమ్మి మోసపోవద్దన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచులు లోనీ జగన్ కవిత ఈర్వంతరావు కొల్లూరు ఉపసర్పంచ్ రవి అధికారులు.. ఏపిఎం భాస్కర్ రెవిన్యూ ఆర్ ఐ సయ్యద్ హుస్సేన్ ఏఈఓ శంకర్ సీసీ నాగలక్ష్మి ట్యాబ్ ఆపరేటర్లు కొల్లూరు డ్వాక్రా మహిళా సంఘం అధ్యక్షురాలు నిమ్మల శారద వివోఏ ప్రవీణ్ దిగంబర్ డాక్రా సంఘ మహిళలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ

-హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం హాజరై పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11

చండూరు మున్సిపాలిటీ లోని సన్ షైన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, ప్రీ ప్రైమరీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైమరీ విద్యాభ్యాసాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాబోతుంది కావున వారు ప్రైమరీ విద్యా స్థాయిలోనే క్రమశిక్షణ ఆలోచన విధానం నడవడిక అదేవిధంగా చదువులోనూ ముందంజలో ఉంటూ సన్ షైన్ పాఠశాల యొక్క పేరును దినదినాభివృద్ధి చేయాలని అదేవిధంగా వారి తల్లిదండ్రుల యొక్క ఆశయాలను అందుకోవాలని అన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ ద్వారా ఒక నూతన ఒరవడిని సృష్టించి విద్యార్థుల యొక్క భవిష్యత్తు నిర్మాణం గురించి వారికి వివరించడం జరిగింది. భావి భారత ఉత్తమ పౌరులుగా పేరు ప్రఖ్యాతులు పొందాలంటే ఇప్పటినుండే పట్టుదలగా అనుకున్నది సాధించడం కోసం కష్టపడాలని నిరంతరం మన లక్ష్యాన్ని చేరుకోవడానికి కావలసిన అవగాహనను పెంపొందించుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చేరిన తొలినాలలో భయంగా ఉన్న ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ భయాన్ని నిర్భయంగా మార్చుకొని భవిష్యత్తు నిర్మాణం కోసం కరస్పాండెంట్ కోడి వెంకన్న, సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. అదేవిధంగా మా ప్రీ ప్రైమరీ విద్యను మధుర జ్ఞాపకాలతో పూర్తిచేసే విధంగా సహకరించిన టీచర్లకు కరస్పాండెంట్ ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ వెంకన్న ప్రిన్సిపాల్ రవికాంత్ కార్యక్రమ నిర్వాహకులు రమేష్ సార్, లతీఫ్ పాషా ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

## రామ్-రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, తెలంగాణ పత్రిక

రామ్-రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ, సమాజంలో అసమానతలు ఎక్కువగా ఉన్న కాలంలో అందరూ సమానంగా జీవించాలని, ప్రతి ఒక్కరికీ విద్య అందాలని కాంక్షించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. చదువుతోనే జ్ఞానం పెరుగుతుందని భావించి, విద్యకు ప్రాధాన్యతనిస్తూ సమాజ మార్పు కోసం కృషి చేశారని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల పిల్లలను ఒకచోట చేర్చి విద్య బోధించిన ఘనత వారి దంపతులకు దక్కిందన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ ఈ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, కాజా మీయ, ముస్తాక్, వెంకటేష్, ఉస్మాన్, శ్రీనివాస చారి, చందు, అక్బర్, మీడియా ఇన్‌చార్జ్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో జ్యోతిరావు పూలే వేడుకలు

ఎలిగేడు, ఏప్రిల్11, (తెలంగాణ పత్రిక)



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు పల్లెర్ల వెంకటేష్ (నర్సాపూర్, సర్పంచ) కమిటీ సభ్యులు సర్పంచులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూనాల పూలమాలలు వేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మహాత్ముడు అని వారి కృషి మరవలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల సర్పంచులు కప్పల ప్రవీణ్, కవ్వంపల్లి బాపయ్య, రంగులత శ్రీనివాస్, ఏలేటి వెంకట్ రెడ్డి, మద్దెల రమాదేవి సంపత్, కమిటీ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి రాజనర్స్, మామిడాల రమేష్, తాటిపర్తి రమేష్, బోయిన సత్యం, బోయిన సుమ, నేతరి సంపత్, పల్ల కార్తీక్, బండ రమేష్, బుర్ర శ్రీనివాస్, సాయి , రాకేష్ , నరేందర్, గొడుగుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11

ఎరెవ్ ఎలవ్ 2026 లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలి. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరైవ్ ఎలెవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంతోపాటు, ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. అరేవ్ అలైవ్2026 లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు జిల్లా ప్రజలు, వాహనదారులు భాగస్వాములు కావాలని కోరారు. స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు, మన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాలపై ఇకపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల వివరాలు Day-113వ తేదీ సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం. Day-2 14 వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టడం. Day-3 15వ తేదీ బుధవారం స్కూళ్ళు, కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. స్కూళ్ళు, కళాశాలల బస్సుల డ్రైవర్లకు అవగాహనా




సదస్సులు Day-4 16వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వారి లైసెన్సులు, యూనిఫామ్ ఇతరత్రా తనిఖీలు నిర్వహించడం. Day-5 17వ తేదీ శుక్రవారం యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రథమ చికిత్స, స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. Day-6 18వ తేదీ శనివారం ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలను విధించడం, ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహణ. జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత, ప్రజలు, వాహనదారులను చైతన్యపరిచే ఇట్టి కార్యక్రమాలకు పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

# ఓ సారు చేయూత పింఛన్లు ఏవయ్యా

ఎలిగేడు, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక)

సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో తాజాగా చేయూత పింఛన్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి మంజూరు చేయనున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడంతో దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. గతంలో 2022 ఆగస్టు కంటే ముందు దరఖాస్తు చేసుకున్న చాలామందికి ఇప్పటికి పింఛన్ మంజూరు చేయడం లేదని దరఖాస్తుదారులు వాపోతున్నారు. కేవలం భర్త చనిపోతాయి భార్యకు మాత్రమే పింఛన్లు అందించారు. కొత్తగా ఒక్కరికి కూడా చేయూత పింఛన్లు ఇవ్వలేదని వాపోతున్నారు. ఎలిగేడు మండలంలోని 12 గ్రామాలలో మొత్తం 3074 మందికి పెన్షన్లు అందుకుంటున్నారు. వీటిల వృద్ధులు1313 మంది, దివ్యాంగులు 503 మంది, వితంతువులు 937 మంది, నేత కార్మికులు63, గీత కార్మికులు136 మంది, ఒంటరి మహిళలు 63, బీడీ కార్మికులు 59 మంది, లబ్ధి పొందుతున్నారని ఎంపీడీవో అధికారులు తెలిపారు. 2022 సంవత్సరానికి ముందు



చేయూత పింఛన్ల కోసం 500 మందికి పైగా ఆర్జీలు సమర్పించారు అయినప్పటికీ పరిష్కారం కాలేదు చేయూత పింఛన్ల సైటును 2022 సెప్టెంబర్ నుంచి నిలిపివేశారు. కొత్తగ కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు సైట్ తెరవలేదు. ప్రజాపాలన ప్రజావాణి కార్యక్రమాలను వచ్చిన దరఖాస్తులు అధికారులు వద్దే ఉన్నాయి. ఈనెల 2 నుండి ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దీంతో ఈసారైనా చేయూత పింఛన్లు మంజూరు అవుతాయని ఆశతో ఆర్జీలు సమర్పిస్తున్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

-టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో వేడుకలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద మహనీయ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతిని టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యార్థులు, యువత, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించడం గర్వకారణమన్నారు. దేశంలోనే తొలి పాఠశాలను ప్రారంభించి, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన మహనీయుడిగా పూలేను కొనియాడారు. అనేక అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా, తన భార్యతో కలిసి విద్యకు పునాది వేసి సమాజాన్ని



చైతన్యవంతం చేశారని పేర్కొన్నారు. మహిళల విద్యాభివృద్ధికి మార్గం చూపిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించడం మన అందరి బాధ్యత అని, విద్యార్థులు మరియు యువత ఆయన ఆదర్శాలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పూలే ఆశయాల దారిలోనే పాలన సాగించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె అప్రోచ్ ఎండి సమీర్, లింగంపల్లి అబ్బి, ప్రశాంత్, సత్యనారాయణ, రాజు, ముజ్జు రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హైస్కూల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా

భద్రాద్రి కొత్తగూడెం ఆర్‌సి, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)

మణుగూరు పట్టణంలోని పివీ కాలనీ సింగరేణి ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి హాజరై పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేటి రోజుల్లో స్త్రీలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి సావిత్రిబాయి పూలే గారి త్యాగాలు ప్రధాన కారణమని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం మహిళలు పురుషులతో సమానంగా అన్ని



రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ఇన్నయ్య మాట్లాడుతూ, పూలే గారు అణగారిన వర్గాలకు విద్యను అందించినందునే నేడు సమాజంలో ఎక్కువ మంది విద్యావంతులయ్యారని తెలిపారు. అందువల్ల సమాన అవకాశాలు అందరికీ లభిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, మస్తానయ్య, వెంకన్న, శత్రు, దయానంద్, లక్ష్మి, మమత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-మెడికల్ కాలేజీలో ఫ్లాష్ మాబ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్11, తెలంగాణ పత్రిక

డ్రగ్స్ తో కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు వైద్యులు, వైద్య విద్యార్థులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల పరిధిలోని వైద్య కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.డ్రగ్స్ తో కలిగే నష్టాలపై వైద్య విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని, నిర్దేశిత గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. హెచ్ పీ వీ వ్యాక్సిన్ వేస్తున్నారని వివరించారు. యోగా తో ఉపయోగాలు తెలియజేసేందుకు సిరిసిల్లలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు వైద్యుల సలహా సూచనలకు అందరూ ఎంతో విలువ ఇస్తారని, ప్రతి డాక్టర్ తమ వద్దకు వచ్చే వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వాలని, వైద్య విద్యార్థులు యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలు, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత మంచి అలవాట్లు, ఆహారంపై శ్రద్ధ భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను సన్మానించారు. వైద్య కళాశాల పనులు గడువులోగా పూర్తి చేయాలి వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వైద్య కళాశాల భవనం, బాలుర, బాలిక హాస్టళ్లు, మెస్ ఇతర పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి, ఈఈ నరసింహాచారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జున చక్రవర్తి, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ సంతోష్ కుమార్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వల్బాపూర్ లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ 20,000 రూపాయల ఆర్థిక సహాయం

**-యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి..**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయనందన్ రెడ్డి రూ 20,000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. వల్బాపూర్ గ్రామంలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పురస్కరించుకొని, గ్రామస్తులు కమిటీ ఏర్పాటు చేసుకొని, యుఫ్ టి వి సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా, శనివారం తన అనుచరులతో రూ 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కోరిన వెంటనే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి కి గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భారతదేశంలో పౌరులందరికీ భారత రాజ్యాంగాన్ని రచించి, బహుజన వర్గాలకు, పేద ప్రజలకు దిక్సూచిగా నిలిచి, అణగారిన వర్గాలకు రిజర్వేషన్ల పేరిట ఆశాజ్యోతి గా నిలిచి, దేశంలో ప్రజలలో సమానత్వం కలిసిమెలిసి సోదర భావంతో కలిగి ఉండాలని, దేశ ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం అనుసరిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తూ, రాచరిక పాలనను కాలరాస్తూ, ధనికులకు, పేదలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తూ, బహుజన మేధావిగా అంబేద్కర్ కీర్తించబడుతున్నారని, దీన ప్రజల పేరిట దీనబంధువుగా పేరుగాంచిన తన సేవలు మరువలేని అని అంబేద్కర్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు అందె కుమార్, కోశాధికారి గట్టయ్య, జీడి రాజు, బిక్షపతి, సదాశివరెడ్డి, యుఫ్ టీవీ ప్రతినిధులు అమృత ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ సమ్మిరెడ్డి, వార్డు సభ్యులు కుమారస్వామి, మంతెన శ్రీధర్, బిక్షపతి, తాళ్లపల్లి కుమారస్వామి, దాసారపు అశోక్, వంశీ, రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**- పూలే ఆశయ సాధన కు ప్రతి వ్యక్తి కృషి చేయాలి**
**- పిఎసిఎస్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్**

ఆత్మకూరు, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక ):



సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆత్మకూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్, పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, భారత సమాజంలో శతాబ్దాలుగా కొనసాగిన అసమానతలను తొలగించి సామాన్య ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు పూలే చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఆధిపత్య వర్గాలు తమ దోపిడి విధానాలకు సామాన్య ప్రజల సమ్మతిని పొందేందుకు కృత్రిమంగా చాతుర్వర్ణ వ్యవస్థను నిర్మించాయని, అందులో సంపదను సృష్టించే శ్రామిక వర్గాలకు శూద్రులు, అతి శూద్రులు అనే పేర్లు పెట్టి వారిని సామాజికంగా అణచివేశారని తెలిపారు. అలాంటి అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించారని గుర్తుచేశారు. ఈ సంస్థ ద్వారా నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతో పాటు రైతులు, కూలీలను హక్కుల కోసం సంఘటిత పరచడంలో పూలే విశేషంగా కృషి చేశారని అన్నారు. విద్యా విజ్ఞానం ద్వారానే శూద్రులు, అతిశూద్రులు తమ హక్కులను సాధించగలరని ముందుగానే గుర్తించిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. అందుకే అణగారిన వర్గాల పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించి విద్యా వ్యాప్తికి పునాది వేశారని చెప్పారు. ముఖ్యంగా మహిళల విద్యకు ఆయన ప్రాధాన్యతనిస్తూ భారతీయ మహిళా లోకానికి కొత్త దారులు చూపారని అన్నారు. దళిత మరియు వెనుకబడిన వర్గాల మహిళలకు కూడా విద్య అందాలనే లక్ష్యంతో ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించిన గొప్ప సామాజిక సంస్కర్తగా పూలే చరిత్రలో నిలిచిపోయారని వివరించారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చూపిన మార్గం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను కార్యరూపం దాల్చే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రవీందర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, ప్రచార కార్యదర్శి అలువాల రవి, మూల ప్రసాద్, అంజలి రమేష్, కోల రమేష్, కొమ్ము సరోజన, ఆత్మకూరు వీరేందర్, పాత్రికేయులు పెరుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రోజు న అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ ఈ రోజు యాచాకులకి పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు శనివారం మాకు సహకరించిన దాతలు లింగం పేట్ వ్యాస్తువులైన మేకల శ్రీనివాస్ శరణ్య పెల్లి రోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, బోడిగే దేవరాజు, గొశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**-నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 11, తెలంగాణ పత్రిక

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాల శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మౌనిక విజయ్



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11 .

కోటగిరి మండలంలోని సుద్దులం తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మూడ్ మౌనిక విజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పశు వుల పెంపకం దారులు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆమె సూచించారు. పశువులకు ఉచితంగా టీకాలను మందులను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఉన్న పసుపు పెంపకందారులు పశువులకు టీకాలను తప్పకుండా తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడ్ మౌనిక విజయ్ అధికారులు... మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ సిబ్బంది సుధీర్ గౌడ్ అటెండర్లు భాస్కర్ సతీష్ గోపాలమిత్ర గాయక్వాడ్ రాము స్థానిక తండా నాయకులు మోతిలాల్ అనిల్ పశు పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే సేవలు ఆదర్శనీయం


ముధోల్: 11ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



మహాత్మ జ్యోతిబాపూలే సేవలు ఆదర్శనీయమని జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్షులు పోతన్న యాదవ్, సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జ్యోతిబా పూలే చౌరస్తా వద్ద 199 జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలో విద్యారంగంలో ప్రగతిని సాధించడానికి వెనుక పూలే ఎంతో కృషి ఉందన్నారు. ఆయన చేసిన సేవలు భావితరాలకు అందాలని ప్రతి ఏడాది జయంతి వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతిబా పూలే కమిటీ కోశాధికారి మంత్రి సాయన్న, ప్రధాన కార్యదర్శి తాటివార్ రమేష్, నాయకులు గడ్డం సుభాష్, మదన్ మోరే, గౌతమ్, శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోనే పేదలకు ఇండ్లు

-మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి



ముధోల్: 11ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత సర్కార్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ అంటూ ప్రజల మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల ను కట్టించడంతో పేదింటి కల సాకారమైందన్నారు. దీంతో నూతన గృహ ప్రవేశం లో కందరీ సంధ్య-మానిక్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జంకి సాయ రెడ్డి,ఎన్. ప్రవీణ్ రెడ్డి, గౌతమ్, మధు గౌడ్, కిష్టారెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు




భద్రాద్రి కొత్తగూడెం ఆర్‌సి, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా నాయకురాలు మల్లెల ఉషారాణి హాజరై పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లెల ఉషారాణి మాట్లాడుతూ, పూలే గారు సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమాన హక్కుల కోసం చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యా రంగంలో ఆయన తీసుకువచ్చిన మార్పులు నేటి సమాజ అభివృద్ధికి పునాది వేశాయని తెలిపారు. మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆయన భార్య సావిత్రిబాయి పూలే గారితో కలిసి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నేటి తరంలో కూడా పూలే గారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ఎంతో అవసరమని, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు సమాజానికి న్యాయం చేయడంలో కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి సహా పలువురు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. పూలే గారి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11



జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా,భూభారతి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ఇతర భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శనివారం తాసిల్దారులు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సడలించిన నిబంధనల ఆధారంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత దరఖాస్తులపై వెంటనే నోటీసులు జారీ చేసి, వేగవంతమైన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని తాసిల్దారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తాసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా అన్ని భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, డిలీషన్ ప్రక్రియను కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేపట్టాలని సూచించారు. మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు విషయంలో నోటీసులు జారీ చేసి, సరైన ధ్రువీకరణ అనంతరం మాత్రమే చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ ప్రక్రియలో బిఎల్వోలు క్షేత్రస్థాయిలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పాల్వంచ, దమ్మపేట, కరకగూడెం తదితర మండలాల్లో ఉన్న అటవీ, రెవెన్యూ ఇతర భూ సమస్యలకు సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే సిద్ధం చేసి రేపటిలోగా సమర్పించాలని తాసిల్దారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# భద్రాద్రి కొత్తగూడెం, అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు కురిమెల్ల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సమాజ సంస్కరణల కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ముఖ్యంగా సామాజిక అసమానతలను తొలగించడం, విద్య ద్వారా సమాజాన్ని అభివృద్ధి పరచడం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం వంటి పూలే ఆశయాలను ప్రతిపాదించారు. కార్యక్రమంలో ఏజెన్సీ దళిత హక్కుల పోరాట సంఘం వ్యవస్థాపకులు బొమ్మర శ్రీనివాస్ మాట్లాడుతూ, పూలే చూపిన మార్గం నేటికీ సమాజానికి దారిదీపంగా నిలుస్తోందని పేర్కొన్నారు. వానపాకుల రాంబాబు, దళిత మహిళ నాయకురాలు కరిసే రత్నకుమారి, మేదిని లక్ష్మి తదితరులు మాట్లాడుతూ మహిళా సాధికారత, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం కోసం పూలే చేసిన సేవలను కొనియాడారు. మాదిగ ఐక్య వేదిక నాయకులు వేల్పుల భాస్కర్, అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత సిద్ధల రవి మాట్లాడుతూ, పూలే ఆశయాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి యువతలో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఐక్యత ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వీసీ జేఏసీ నాయకులు సామ్రాట్ సంజీవ్ మహారాజ్, రేగళ్ల పెద్ద తండా సర్పంచ్ పూర్ణ, బోడ రమేష్, చదలవాడ సూరి, సంగం లక్ష్మణ్, భూపతి అశోక్, రామ నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పూలే ఆశయాలను కేవలం జయంతి రోజుల్లో మాత్రమే కాకుండా, ప్రతి రోజూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివరలో పాల్గొన్న వారందరూ పూలే ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

## హనుమకొండ--వరంగల్ జిల్లాలను కలిపితేనే వరంగల్ మహానగర అభివృద్ధి సాధ్యం

– రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు

వరంగల్, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక):



తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ముఖ్యమైన చారిత్రక నగరంగా గుర్తింపు పొందిన వరంగల్ మహానగరం అభివృద్ధి చెందాలంటే ప్రస్తుతం వేర్వేరుగా ఉన్న హనుమకొండ జిల్లాను మరియు వరంగల్ జిల్లానులను ఒకే జిల్లాగా విలీనం చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు అభిప్రాయపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను పునర్విభజన సమయంలో ఆరు జిల్లాలుగా విభజించడం వల్ల వరంగల్ మహానగర అభివృద్ధికి తీవ్ర నష్టం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన జిల్లాల పునర్విభజనలో గ్రేటర్ వరంగల్ మహానగరాన్ని రెండు భాగాలుగా విభజించి, ఒక భాగాన్ని హనుమకొండ జిల్లా లో, మరో భాగాన్ని వరంగల్ జిల్లాలో చేర్చడం జరిగిందని చెప్పారు. దీని కారణంగా ఈ రెండు జిల్లాలు రాష్ట్రంలోనే చిన్న జిల్లాలుగా మారిపోయాయని తెలిపారు. ప్రస్తుతం ఈ రెండు జిల్లాల్లో రెండు రెవెన్యూ డివిజన్లు మాత్రమే ఉండగా, కొత్తగా ఏర్పడిన సిద్దిపేట జిల్లా లో మూడు రెవెన్యూ డివిజన్లు ఉండటంతో అది పెద్ద జిల్లాగా అవతరించిందని ఆయన వివరించారు. దీంతో ఒకప్పుడు తెలంగాణలో అతిపెద్ద జిల్లాగా ఉన్న వరంగల్ తన ప్రాధాన్యతను కోల్పోయిందని అన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కావాలని చేసిందో లేక యాదృచ్ఛికంగా జరిగిందో తెలియదు కానీ వరంగల్ ప్రాంతానికి మాత్రం ఇది చారిత్రక తప్పిదంగా మిగిలిపోయిందని వేణు అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో అనేక అభివృద్ధి అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హర్ దే స్కీమ్ పథకం దేశంలోని 12 చారిత్రక నగరాల అభివృద్ధి కోసం ప్రారంభించబడిందని, వరంగల్ పెద్ద నగరంగా ఉన్నందువల్లే ఈ పథకంలో ఎంపికై అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ సిటీ మిషన్ లో దేశవ్యాప్తంగా 100 పెద్ద నగరాలను ఎంపిక చేయగా, వాటిలో వరంగల్ నగరం కూడా చోటు దక్కించుకుని ప్రస్తుతం అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పట్టణాల మౌలిక వసతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత మిషన్ పథకంలో కూడా వరంగల్ నగరం ఎంపిక కావడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అయితే వరంగల్ మరియు హనుమకొండ నగరాలు వేర్వేరు జిల్లాల్లో ఉండటం వల్ల భవిష్యత్తులో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పెద్ద నగరాల అభివృద్ధి పథకాల్లో గ్రేటర్ వరంగల్‌ను ఒకే నగరంగా పరిగణించే అవకాశం తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రెండు వేర్వేరు జిల్లాలుగా ఉన్నందున అవి చిన్న నగరాలుగా పరిగణించబడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కావున గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న ప్రాంతాలన్నింటిని కలిపి ఒకే జిల్లాగా ఏర్పాటు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, తద్వారా వరంగల్ నగరం తెలంగాణలో మరో ప్రధాన నగరంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా ఎదిగే సామర్థ్యం కూడా వరంగల్‌కు ఉందని పేర్కొన్నారు. 12వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్యానికి రాజధానిగా వెలుగొందిన వరంగల్ నగరం నేటి పరిస్థితుల్లో తన ప్రాధాన్యత కోల్పోయే పరిస్థితి రావడం బాధాకరమని వేణు అన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాలు ఒక్కటైతే పరిపాలన పరంగా కలెక్టరేట్ భవనం హనుమకొండకు తరలిపోతుందనే అపోహ కొందరిలో ఉందని, అయితే కలెక్టరేట్ కార్యాలయాన్ని వరంగల్‌లోనే కొనసాగించడం ద్వారా ఆ అపోహలను తొలగించవచ్చని ఆయన సూచించారు. ప్రజలు, పౌరసమాజం ఈ అంశంపై అవగాహన పెంచుకుని స్పందిస్తే ప్రభుత్వం తప్పనిసరిగా ఈ రెండు జిల్లాలను విలీనం చేసి ఒకే జిల్లాగా ప్రకటించే అవకాశం ఉందని వేణు అభిప్రాయపడ్డారు. గతంలో జరిగిన పరిపాలనా లోపాలను సవరించే దిశగా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలను ఒకే జిల్లాగా మార్చితే గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం లభిస్తుందని, అలాగే తెలంగాణ అభివృద్ధికి కూడా ఇది మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపులే 199వ జయంతి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 11:



తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరస్వామి ఆధ్వర్యంలో దళిత, బడుగు, బలహీన వర్గాల విద్యా ప్రధాత జ్యోతిరావు పూలె జయంతి కార్యక్రమాన్ని మంగపేట మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోట్లాది మంది సామాన్యుల జీవితాల్లో ఆత్మగౌరవ దీపాన్ని వెలిగించిన అసలైన చరిత్రకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని కొనియాడారు. పూలే ఆలోచనలు తర్వాత కాలంలో డా. బి. ఆర్. అంబేద్కర్ కు స్పూర్తి ని నింపాయని, అంబేద్కర్ తన గురువుగా పూలే ను స్వీకరించారని, నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ కు, విద్యా హక్కు కు పునాది వేసిన జ్యోతిరావు పూలే మహనీయుని ప్రస్థానం అద్వితీయం. సమాజ మార్పుకు విద్యే మూలమణి నమ్మిన పూలే బాలికల కోసం పాఠశాల ను స్థాపించి, తన భార్య సావిత్రి బాయి పూలే ను విద్యా వంతురాలిని చేసి, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయ రాలుగా చేసిన ఘనత జ్యోతిరావు పూలేది. మతం పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టేందుకు సత్యశోదక్ సమాజం స్థాపించి ప్రాథ్యామ్నాయ సాంసృతి కీ మార్గం చూపెట్టాడు అని, జ్యోతిరావు పూలే, మార్గన్ని, ఆశయాలను కొనసాగించాలని పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య, మండల నాయకులు, గుళ్లగట్టు విజయరావు,రవి, దాసరి ఎల్లయ్య, గాజర్ల రాజు, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి,యెంపెల్లి మల్లేష్, బీసీ నాయకులు లక్షమన్, ధర్మారపు సాయిలు, ధర్మారాపు యామిని తదితరులు హాజరైనారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

ముధోల్: 11ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శనివారం మహాత్మ జ్యోతిబాపూలే 199 జయంతి వేడుకలను శాస్త్రవేత్త డాక్టర్ ఆకుల దినేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దీంతో ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే గారి ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. వెనకబడిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం పరిశోధన కేంద్రం సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం





**-జీజీహెచ్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. అలాగే డెడికేటెడ్ సెమీ ఐసీయూ వార్డును ప్రారంభించి.. అక్కడ అందించే సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ లో ప్రారంభించామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కోర్టు నిర్మాణ పనుల పరిశీలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు భవన పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతి పై ఆరా తీసి.. ఆర్ అండ్ బీ అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్ ఎంఓ డాక్టర్ సంతోష్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, ఆర్ అండ్ బీ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతానికి అందని ద్రాక్షలా మారిన వైద్య సేవలు

**-పీహెచ్‌సీలో డాక్టర్ల ఇష్టారాజ్యం....!**
**-వైద్య సేవలలో డాక్టర్ ల నిర్లక్ష్య వైఖరి పై, ప్రభుత్వ వైద్య ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే దీనంతటికి కారణం?**
**-ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రాణాలంటే ఇంత నిర్లక్ష్యమా?**
**-ఇప్పటికైనా డాక్టర్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలి**
**-ఏజెన్సీ ప్రాంత ప్రజలకు 24 గంటల వైద్య సౌకర్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలి?**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్11(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ప్రభుత్వ వైద్యుల తీరు మాత్రం అస్సలు మారడం లేదు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అండగా ఉండాల్సిన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) లోని వైద్య సేవలు అందించడంలో నేడు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా గిరిజన గ్రామాల ప్రజలు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కొత్తగూడ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్లు తమకు నచ్చినప్పుడే అత్తగారింటికి చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నట్లుగా వారి వ్యవహార శైలి ఉంది. ఉదయం నిర్ణీత సమయానికి అనుగుణంగా రాకపోవడం. సాయంత్రం 3 లేదా 4 గంటలకే విధులకు స్వస్తి చెప్పి, ఏదో సరదాగా సినిమా చూసి వెళ్లిపోయినట్టుగా ఇంటికి వెళ్ళిపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిందేనా? అవుననే అంటున్నారు ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడలో సరైన వైద్యం అందకపోవడంతో, చిన్న ప్రమాదం జరిగినా? ప్రాణం మీదికి వచ్చినా? కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సంపేటకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా జరిగిన బైక్ ప్రమాద ఘటనలో బాధితుడు శ్రీనుకు కొత్తగూడ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో, పరిస్థితి విషమించి నర్సంపేటకు తరలించడమే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. అంతేకాకుండా ఈ కొత్తగూడ, గంగారం మండలా లకు అతి సమీపంలో ఏ ఒక్క ప్రభుత్వ సామాజిక వైద్య కేంద్రం గాని, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి గాని లేకపోవడం తముపూర్వ జన్మలో చేసుకున్న కర్మమంటూ... ఏజెన్సీ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ఏజెన్సీ ప్రాంత గ్రామ ప్రజలకు విధులు నిర్వర్తిస్తూ డాక్టర్లు అందుబాటులో లేకపోవడం తో, రాత్రి వేళల్లో ఏదైనా అత్యవసర వైద్య సేవలు కావాలన్నా?, ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగినా?, బాధితుల విషమ పరిస్థితి అతిదారుణంగా అద్వాన్న పరిస్థితిగా వారి జీవితాలు మారిపోతున్నాయి. ఒకానొక పరిస్థితిలో చివరికి వారి ప్రాణాలు అనంత లోకంలో కలిసిపోతున్నాయి. ఈ ఏజెన్సీ ప్రాంత గ్రామాల ప్రజల ప్రాణాలంటే అంత చులకన భావమా? లేకుంటే ఇలాంటి పరిస్థితులలో ప్రజలకు కావలసిన వైద్య సేవలను విస్తరించి, రోగులను ఆదుకునే విధంగా జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి, కొత్తగూడ పిహెచ్సిలో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. విధులకు గైర్హాజరయ్యే డాక్టర్లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అదేవిధంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రభుత్వం ఇంతవరకు చర్యలు ఎందుకు చేపట్టడం లేదు? ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చినా? ఎన్ని ప్రభుత్వాలు మారినా?, ఏజెన్సీ ప్రాంత వాసుల జీవితాలు ఇంకా! మారవా? దశాబ్దాల కాలాలపాటు ఎదురుచూపులతో సరిపెట్టుకోవాల్సిందేనా? వైద్యరంగంలో, వైద్య సేవలను విస్తరించి ఈ గిరిజన ప్రాంత వాసుల జీవితంలో వెలుగు నింపలేరా? నేడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైన, వైద్య సేవలలో ప్రక్షాళన గావించి, ఆరోగ్యంపరంగా ప్రజలను ఆదుకుంటుందా? గత ప్రభుత్వాల మాదిరిగానే, సమావేశాలలో ప్రసంగాలలో ప్రగల్భాలు పలకడం వరకే పరిమితమవుతుందా? మా ప్రాణాలు గాలిలో కలిసి పోయాక వస్తారా? అని హెచ్చరిస్తూ.... వేచి చూడాల్సిందేనని మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు, కొత్తగూడ ఉమ్మడి మండలాల ప్రజలు నిషితంగా చర్చించుకుంటున్నారు.




# యువతీ,యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**-తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిషోర్,సీఐ గణేష్**
**-నేడు సమాజంలో ప్రతి వ్యక్తి క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి**
**-హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 11





తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడానికి పోలీస్ డిపార్ట్మెంట్ సహకరించాలి టీమ్ సభ్యులు కోరడం జరిగింది.తొర్రూరు డివిజన్ ఏప్రిల్ 11 శనివారం మహబూబాబాద్ జిల్లా హుమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా డివిజన్ కమిటీ కమిటీ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ స్థానిక డిఎస్పి కృష్ణ కిషోర్,తొర్రూర్ సిఐ గణేష్ టీం సభ్యులు సే నో టు డ్రగ్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ప్రతి యువతి యువకులు డ్రగ్స్ కి దూరంగా ఉండి కుటుంబాలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే కాకుండా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరిస్తూ క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లాలని రాష్ట్ర డిజిపి గారి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ పోలీసు వారి సూచనలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు ఉమేష్ టీం సభ్యులు కుంభం.మహేష్ కుమార్ గౌడ్,మల్లెపాకఅనిల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే యతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధి నెల్లూరు గ్రామ పంచాయతీ పరిధి పెద్దపూర్ గ్రామంలో యాతిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ మెగావత్ రవి తెలిపారు ఈ ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు పెద్దాపూర్ గ్రామంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో గ్రామస్తులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని అన్ని గ్రామాల నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# ఇష్టారాజ్యంగా కరెంటు కోత

**- అవస్థలు పడుతున్న ప్రజలు**

ఆత్మకూర్ ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక):



ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్య మూలంగా కరెంటు ఇష్టారాజ్యంగా వస్తు పోవడంతో ఎక్కువ రావడంతో విద్యుత్ దీపాలు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు కూలర్ కాలిపోయిన సంఘటనలు జరుగుతున్నాయి. ఆత్మకూర్ మండలంలో సబ్ స్టేషన్ లో ఇష్టారాజంగా కరెంటు కోతతో పాటు రావడం పోవడంతో ట్యూబ్ లైట్లు కూలర్లు టీవీలు కాలిపోతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. మండల కేంద్రంలో గత కొంతకాలం క్రితం ఇలాగనే ఎక్కువ తక్కువ కరెంటు రావడంతో పాటు ఇష్టరాజ్యంగా విద్యుత్ కోత విధించడంతో ఇండ్లలోని పాన్లు కూలర్లు ల్యాప్టాప్ లు ట్యూబ్లైట్లు గత సంవత్సరం కాలిపోయిన విషయం తెలిసిందే. మళ్లీ అదే విధంగా ఇప్పుడు పది నిమిషాలకోసారి విద్యుత్ రావడం పోవడంతో గ్రామస్తులు భయపడుతున్నారు తమ విలువైన ఏసీలు కూలర్లు ఫ్యాన్లు లాప్టాప్ లకు ఏమన్నా అవుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పక్షం రోజుల నుండి ఇదే విధంగా జరుగుతున్న కూడా ట్రాన్స్కో అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని మండల కేంద్రం కు చెందిన పలువురు అంటున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యుత్ ఎక్కువ తక్కువ రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే దృష్టి సారించి విద్యుత్ కోత లేకుండా ఎక్కువ తక్కువ రాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గూడూరు పట్టణ గౌడ యూత్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారంఏప్రిల్11.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు పట్టణ కేంద్రంలో గౌడ యువకులంతా కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా గూడూరు పట్టణ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా కన్న వెంకటేశ్వర్లు గౌడ్ , తండ హరీష్ గౌడ్ లు. అధ్యక్షుడిగా కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా పానుగంటి రామకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పానుగంటి అజయ్ కుమార్ గౌడ్, కార్యదర్శులుగా బత్తిని శంకర్ గౌడ్, సమ్మెట చాణిక్య గౌడ్, కోల రంజిత్ గౌడ్, కోశాధికారిగా పూజారి సందీప్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా బోల్లికొండ రాజు గౌడ్, భీమగాని వేణు గోపాల్ గౌడ్, బుర్ర అజయ్ గౌడ్, పుల్లూరి భాస్కర్ గౌడ్, సమ్మెట రఘు గౌడ్, కప్పల వంశీకృష్ణ గౌడ్ , ఊడుగుల మురళి గౌడ్, బుర్ర రాజు గౌడ్, మేరుగు నరేష్ గౌడ్, వడ్లకొండ రాము గౌడ్, బాలకృష్ణ గౌడ్, నలమాస సుధాకర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గౌడ పెద్ద మనుషులు మేరుగు మల్లయ్య గౌడ్, సమ్మెట సాంబయ్య గౌడ్, పానుగంటి వీరస్వామి గౌడ్, సమ్మెట సుధాకర్ గౌడ్, పొన్నం వెంకన్న గౌడ్, బాలగోని శ్రీధర్ గౌడ్, తదితరులు హాజరై వీరిని అభినందించారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు

**-జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్,**



చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, అగ్ర కులాల మీద పోరాటం చేసిన యోధుడు మహాత్మ జ్యోతి రావు పూలే 200 వ జయంతిని నల్గొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ గడియారం దగ్గర రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ విద్యార్థి సంఘం, బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య,,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు.బీసీ సంఘం నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని కలెక్టర్, ఎమ్మెల్సీ, మేయర్ కు చిత్రపటాలను బహుహరించారు. వారిలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధన్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కొంపెల్లి రామన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, తెలంగాణ పత్రిక



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా, శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఇంచార్జి ఈవో అంజనారెడ్డి, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాభాలలో మద్యం అమ్మకాలపై నిషేధం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామంలోని దాభాలలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. తీర్మానం ఉల్లంఘిస్తే రూ. 10,000 జరిమానా విధించడంతో పాటు సమాచారం అందించిన వారికి రూ. 5,000 బహుమతి ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే దాభాలను గ్రామానికి కనీసం 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని, బెల్టు షాపుల పని సమయాన్ని ఉదయం 9:30 నుంచి రాత్రి 10:45 వరకు పరిమితం చేశారు. ఈ నిర్ణయాలతో గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడి సామాజిక సమస్యలు తగ్గుతాయని గ్రామ పెద్దలు తెలిపారు.

## జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలల్లో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు




వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధియుడు సాంబయ్య మాట్లాడారు. అంటరానితనం కుల వివక్షత నిర్మూలలతో పాటు మహిలో ధరణకు వారి విద్య కోసం కృషిచేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి శ్రీనివాసరావు నరసింహారెడ్డి విజయ్ మోహన్ రాజు ఖదీర్ భాష చార్లెస్ వెంకటరెడ్డి జయసుధ అమూల్య నవనీత రాధిక ప్రియదర్శిని రేణుకాదేవి ప్రశాంతి దేవి తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌పై అపార్థాలు వద్దు:టీఎస్‌జిహెచ్‌ఎంఎ

-విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి

రాయికల్ మండల రిపోర్టర్ ఏప్రిల్ 11(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న డి.అక్షయ్ ఆత్మహత్య ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని టీఎస్‌జిహెచ్‌ఎంఎ జగిత్యాల జిల్లా ప్రతినిధులు తెలిపారు. శనివారం అక్షయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేస్తారని తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, మంచి ప్రవర్తన కోసం ఇచ్చే సూచనలు, కౌన్సిలింగ్‌ను తల్లిదండ్రులు తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగా నర్సయ్య,ప్రధాన కార్యదర్శి మానుపాటి బన్న, హెచ్‌ఎంలు భోగ రమేష్, ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# రైతును రాజును చేయటమే ప్రభుత్వ లక్ష్యం

-కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు

దేవరుప్పుల, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక):



రైతును రాజును చేయటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు అన్నారు. శనివారం దేవ రుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకే ప్రభుత్వం చొరవ చూపి దళారుల వద్ద మోసపోకుండా ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తేమ లేకుండా కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఆమె కోరారు. ప్రతి ధాన్యపు గింజ చివరి వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వెంట వెంటనే చెల్లింపులు జరుగుతుందన్నారు. బయట దళారులు క్వింటాలకు నాలుగు వందల నుంచి 500 వరకు తక్కువ ధరలకు కొంటున్నారని వారికి ఆమె నష్టపోవద్దని ఆమె సూచించారు. అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బస్వ ఎలేంద్ర, ఉప సర్పంచ్ కూరాకుల కుమార్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు సోమనారాయణ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులు బస్వ వెంకన్న, రెడ్డి రాజుల రమేష్, వరికల రతన్, బస్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

-బీసీ జేఏసీ, గూడూరు నియోజకవర్గ సాధన జేఏసీ లా ఆధ్వర్యంలో

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్ 11. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజున గూడూరు మండల కేంద్రంలో బీసీ జేఏసీ అదేవిధంగా గూడూరు నియోజక వర్గ సాధన జేఏసీ లా సమూహం ఆధ్వర్యంలో, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకుడు పెద్దకాసు కుమార స్వామి, మాట్లాడుతూ.. పురుషుడికి విద్యను అందిస్తే అది ఒక్క వ్యక్తికే పరిమితం అవుతుంది. కానీ స్త్రీ చదువుకుంటే అది మొత్తంగా కుటుంబ అభివృద్ధి కి తోడ్పడుతుంది. అంటూ మహిళలకు, అణగారిన వర్గాల వారికి విద్యా ప్రాధాన్యాన్ని తెలియజెప్పిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే. పూలు సాగు చేసి అమ్మే వ్యాపారం చేస్తున్నందున్న వారి ఇంటి పేరు పూలే గా స్థిరపడింది. ఓసారి స్నేహితుడి ఇంట పెండ్లికి వెళ్ళినప్పుడు కులం పేరుతో జరిగిన అవమానం జ్యోతిరావు పూలే జీవితాన్ని మలుపు తిప్పింది. సంఘ సంస్కర్తను, రచయితను చేసింది .కుల వివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ ఆయన పోరాడారు. అణగారిన వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి సత్యశోధక్ సమాజాన్ని నెలకొల్పాడు. ఇది కుల వివక్షను ప్రశ్నిస్తూ... ఆర్థిక సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించింది. తన భార్య సావిత్రి కూడా భర్త సహకారంతో సంఘ సంస్కరణ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనేవారు. ఆనాటి సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ.. ఈ జంట దేశంలోనే మొదటిసారి పూణేలో 1848లో బాలికల కోసం పాఠశాలను స్థాపించారు. అక్కడ బోధించడానికి ఉపాధ్యాయులు లేకపోవడం తో సావిత్రికి చదువు నేర్పి జ్యోతిరావు పూలే ఉపాధ్యాయురాలిని చేశారు. అంతేకాకుండా రైతులు, మహిళలు, కార్మికుల కోసం రాత్రి పాఠశాలను పూలే ప్రారంభించారని ఆయన సేవలను, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకుడు పెద్దకాసు కుమార స్వామి కొనియాడారు. ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ గూడూరు నియోజకవర్గ సాధన జేఏసీ నాయకులు. సీనియర్ జర్నలిస్ట్ ముక్తవరం సత్యనారాయణ, ఆరే వీరన్న, జలగం సంపత్ రావు ,కత్తి స్వామి, నూకల సురేందర్ యాదవ్, గుండెబోయిన మల్లేష్, నామని సదానందం, రాసమల్ల వెంకటేశ్వర్లు, బత్తుల లక్ష్మణ్, నూకల ఉపేందర్, హెచ్చు శివ, ముత్యం రవి గౌడ్, బండి శ్రీను, బద్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-జిల్లా వైద్యశాఖ అధికారి డా. తుకారాం రాథోడ్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11








ఆరోగ్య వారం కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంలో శనివారం డ్రగ్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డే ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినట్లు జిల్లా వైద్యశాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో నిర్వహించిన డ్రగ్ అవగాహన ర్యాలీలో డా. తుకారాం రాథోడ్ పాల్గొని ప్రజలకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల నియంత్రణలో భాగస్వాములు కావాలని, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు కలిసి చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయి కళ్యాణ్, ప్రోగ్రాం ఆఫీసర్ (సి.హెచ్.ఐ) డా. ప్రతాప్ ఇతర వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలె జయంతినీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లుగారి పద్మ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలె ఒక్క సామజిక విప్లవకారుడని భారతదేశం లో సామాజిక సమానత్వం అంటరానితనం, కుల వివక్ష కోసం పోరాడిన గొప్ప వ్యక్తి స్త్రీలకు విద్య వంటి అంశాలపై అయన చేసిన పోరాటం మరువలేనిది, భారతదేశంలో స్త్రీల విద్యాకు అధ్యుడు మహాత్మా జ్యోతి రావు పూలె భారత దేశంలోనే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 సంవత్సరం పూణే లో స్థాపించిన మహనీయుడు, 9 సంవత్సరాల వయస్సులో ఉన్న సావిత్రి భాయ్ పూలె ను వివాహం చేసుకుని ఆమెకు చదువు చెప్పి విద్యావంతురాలును చేసి భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దినా గొప్ప వేక్తి మహాత్మా జ్యోతి రావు పూలె సత్యశోదక సమాజం 1873 సెప్టెంబర్ 24 న పూలె స్థాపించారు దీని ప్రధాన ఉద్దేశం అణగారిన వర్గాలకు మహిళలకు సమాన హక్కులు కల్పించి బానిసత్వం నుండి విముక్తి చేయడం మహాత్మా జ్యోతి రావు పూలె తన ఆలోచనలను ప్రజలలోకి తీసుకెళ్లాడానికి అనేక పుస్తకాలు రాశారు అందులో ముఖ్యమైనవి కుల వివక్ష బానిసత్వం కోసం గులాంగిరి రైతుల పై జరుగుతున్న దోపిడీకోసం రైతు కన్నీళ్లు సమానత్వం కోసం సార్వజనిక సత్య ధర్మ ఈ బుక్స్ అందరూ చదుకోని జ్ఞానవంతులు కావాలి విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు వివేకం లేని వాడు నీతిని కోల్పోతాడు అని నమ్మిన గొప్ప మహనీయుడు పూలె డాక్టర్ బి, ఆర్ అంబెడ్కర్ కూడ మహాత్మా జ్యోతి రావు పూలెని గురువుగా భావించేవారు, నేడు మనం అనుభవిస్తూన్న విద్య హక్కులు, సామానత్వనికి ముఖ్య పునాది మహాత్మ జ్యోతి రావు పూలె ఆయన చేసిన సేవలు సర్వ సమాజం ఎప్పుడు గుర్తుంచుకొని గర్వంగా జీవించాలన్నారు ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లుగారి నర్సయ్య గౌడ్ గారు వార్డు సభ్యులు గ్యార దేవరాజు రెడ్డిమల్ల రాజానర్సు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, అంబెడ్కర్ సంఘాల మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, ఎంమ్మార్పిస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, నాయకులు నిశాంత్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేణి వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# దమ్ముపేటలో పలు కుటుంబాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరిక

తెలంగాణ పత్రిక దమ్ముపేట ఏప్రిల్ 11

దమ్మపేట మార్కెట్ బజార్ నుండి కుప్పాల నాగరాజు, కుప్పాల రాంబాబు,కుప్పాల లక్ష్మణ్, కుప్పాల భీమయ్య, ఎస్.కె సైదులు వీరితోపాటు 20 కుటుంబాల వారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరటం జరిగింది వీరిని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము వీరికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలో చేర్చుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిందని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని ఈ పోరాటాలు అనేక విజయాలు సాధించి ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరారని అన్నారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మూడు నీడ కల్పిస్తామని, అందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిందని కానీ మండలం పరిధిలో అనేకమంది ఉండటానికి జాగాలేని పేద ప్రజలు అనేకమంది ఉన్నప్పటికీ ఉండటానికి జాగా చూపించలేదని అన్నారు దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో అనేక ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ఆ భూములన్నీ అధికారం చాలా ఇస్తున్న బడా బాబులు చేతుల్లోనే ఉన్నాయని అలాంటి భూములను ప్రభుత్వ యంత్రాంగం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనుబంధ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జాతీయ ప్రథమ మహాసభలు 2026 మే 11,12,13 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు ముందు మే 11వ తేదీన ఇల్లందు పట్టణంలో వేలాది మంది రైతుల తోటి భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఈ మహాసభలకు 16 రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు మే 11వ తేదీ న ఇల్లందు పట్టణంలో




జరుగుతున్న ర్యాలీ బహిరంగ సభకు దమ్మపేట మండలం నుండి వేలాది మంది రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోవడం దుర్గమ్మ, మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షులు పందూరి వీరబాబు, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు కాక వెంకటేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు లింగాలపల్లి గ్రామ సర్పంచ్ ఓకే అప్పారావు తెల్లం నాగేష్ కొండ్రు లక్ష్మి గంగాధర నాగమణి, సోయం సీతారాములు సున్నం నారాయణ కుంజ లక్ష్ముడు రోక్కోల అనిల్ కుమార్ రాఘవులు సోయం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# "నిరంతర కృషి విజయానికి మార్గం"

-యువతకు చెఫ్ అలీ సూచన
-ప్రఖ్యాత చెఫ్ గా పాల్వంచవాసి
-అంతర్జాతీయ వంటకాల్లో నైపుణ్యం
-విరాట్ కోహ్లీ పోలికలతో చెఫ్ సమీర్ అలీ

కామారెడ్డి, ఏప్రిల్11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

క్రికెటర్ విరాట్ కోహ్లీని అద్భుతంగా పోలి ఉండటంతో పాటు, వాణిజ్య ప్రకటనలలో అతని బాడీ డబుల్‌గా కూడా పనిచేసిన చెఫ్ సమీర్ అలీ అందరి ఆదరణ పొందుతున్నారు. కామారెడ్డి జిల్లాలోని పాల్వంచ గ్రామానికి చెందిన అతను హైదరాబాద్‌లో ఒక గౌరవనీయమైన చెఫ్‌గా, ఫిట్‌నెస్ ప్రియుడిగా మరియు ఫ్యాషన్ మోడల్‌గా స్థిరపడ్డాడు. చెఫ్ సమీర్ అలీ, విరాట్ కోహ్లీని పోలి ఉండటం వల్ల గుర్తింపు పొందారు. అతను ప్రకటన చిత్రాలలో కోహ్లీకి బాడీ డబుల్‌గా పనిచేశారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో ఫ్రీలాన్స్ చెఫ్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు. ప్రపంచ స్థాయి వంటకాలలో చెఫ్ సమీర్ అలీ విశిష్ట గుర్తింపు పొందారు. ప్రజలు కొన్నిసార్లు అతన్ని చూసి ఆశ్చర్యపోయి, "ఇతనే విరాట్ కోహ్లీ" అని అప్రయత్నంగా అనేస్తారు. ఈ అసాధారణ పోలిక చెఫ్ సమీర్ అలీకి గుర్తింపుగా మారింది, అంతేకాకుండా ఆయన ప్రకటనల చిత్రాలలో విరాట్ కోహ్లీకి బాడీ డబుల్‌గా కూడా పనిచేశారు. అయితే, కఠినమైన పరిస్థితులు ఎదురైనా తనదైన ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్నారు. కష్టపడి పనిచేసే ప్రతిభావంతుడైన చెఫ్, ఫిట్‌నెస్ మరియు ఫ్యాషన్ మోడల్ అనేదే అతని అసలు గుర్తింపు. చిన్న గ్రామంలో జన్మించిన సమీర్ అలీ ప్రయాణం అంత సులభం కాదు. మొదట్లో క్రికెటర్ కావాలన్నది అతని కల, కానీ వ్యక్తిగత సమస్యల వల్ల ఆ కోరిక నెరవేరలేదు. అయినప్పటికీ, అతను ధైర్యం కోల్పోకుండా తన జీవిత గమనాన్ని మార్చుకోవాలని నిశ్చయించుకున్నాడు. అతను తన వృత్తిని కిచెన్ అసిస్టెంట్‌గా ప్రారంభించి, బెంగళూరులోని ఒక ఇటాలియన్ రెస్టారెంట్‌లో చెఫ్‌లు మార్క్స్ మరియు లాటిల మార్గదర్శకత్వంలో వంటలో ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పొందాడు. ఆ తర్వాత, అతను ఆలివ్ బార్ అండ్ ఫిరంగి కిచెన్ పానీ మరియు మంగీ కేఫ్ వంటి ప్రఖ్యాత రెస్టారెంట్లలో పనిచేస్తూ అంతర్జాతీయ వంటకాలలో నైపుణ్యం సంపాదించాడు. ఇలా నిరంతర కృషితో ప్రముఖుడిగా ఎదిగి అటు స్వగ్రామంలో ఇటు సొంత జిల్లా రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణ పొందుతున్నారు. తాను చెఫ్‌గా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నానని అతను గర్వంగా చెబుతాడు. తెలుగు ప్రముఖులు, హైదరాబాద్ వ్యాపార వర్గాలతో ఆయన కలిసి పనిచేయడం ఆయన పెరుగుతున్న పలుకుబడికి నిదర్శనం. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. అతను ఒక పబ్‌తో అనుబంధం కలిగి ఉండటంతో పాటు, ఫ్రీలాన్స్ చెఫ్ కన్సల్టెంట్‌గా కూడా సేవలు అందిస్తున్నాడు. ఒక చిన్న గ్రామం నుండి గౌరవనీయమైన చెఫ్‌గా, ఫిట్‌నెస్ ప్రియుడిగా మరియు మోడల్‌గా ఎదిగిన ఫిట్ చెఫ్ అలీ ప్రయాణం, పట్టుదల మరియు ధైర్యం కలలను నిజం



చేయగలవనే వాస్తవానికి ఒక ప్రకాశవంతమైన నిదర్శనం. వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, నిరంతర కృషి విజయానికి కీలకం అని ఆయన యువతకు సందేశం ఇస్తున్నారు. ఆయన తన వృత్తిపరమైన మరియు ఫిట్‌నెస్ కార్యకలాపాలను ప్రజలు అభిమానులతో ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్ వాట్సాప్ లలో పంచుకుంటారు. ఆయనను ఇన్‌స్టాగ్రామ్‌లో fitchefall@ మరియు యూట్యూబ్‌లో fitchef aliofficial@వద్ద కూడా అనుసరించవచ్చు , అక్కడ ఆయన తన వృత్తిపరమైన ఫిట్‌నెస్ కార్యకలాపాల సంగ్రహావ లో కనాలను పంచుకుంటారని తెలిపారు.

# బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-76 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మిత్రబృందం

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్11(తెలంగాణపత్రిక)

దమహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం: చిన్ననాటి నుంచి ఆడిపాడి, చదువుకున్న స్నేహితుడి అకాల మరణాన్ని ఆ మిత్ర బృందం జీర్ణించుకోలేకపోయింది. ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించారు. 76 వేల రూపాయలను, మిత్రుడి కుటుంబానికి అందజేసి తన స్నేహాన్ని చాటుకున్నారు. గూడూరు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన మల్లికార్జున్ అనే మిత్రుడు ఇటీవల అనారోగ్యం తో చనిపోయాడు. అతనికి భార్య, కూతురు, వృద్ధాప్యం తో బాధపడుతున్న తల్లిదండ్రులు ఉన్నారు. మిత్రుడి మరణాన్ని తెలుసుకున్న, అతని గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2001 - 2002 పదవ తరగతి బ్యాచ్ మిత్రులందరూ కలిసి, స్నేహితునితో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అతని స్వగ్రామం గోవిందాపురంలోని స్వగృహానికి బయలుదేరి వెళ్లి, బాల్యమిత్రుడు మల్లికార్జున్ చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలు ఉంచి, పూలమాల వేసి, నివాళులు అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, సదానంతరం వారి కుటుంబ సభ్యులకు 76 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో గుర్రపు యాకాంబ్రం, పెసరి శివ, మేరెడ్డి సురేందర్, కోలా



శ్రీనివాస్, కామగాని నవీన్, గడిలా రాజు, బిజ్జా కరుణాకర్, యాకూబ్ పాషా, బీరయ్య, పుట్ట వెంకటేశ్వర్లు, రాజేందర్, మోహన్, రామ్ సింగ్, సమ్మయ్య, కొత్త రమేష్, సుధాకర్, లక్ పతి, సక్రం, వెంకన్న, శంకర్, పొన్నాల స్వామి, గడ్డం హరికృష్ణ, బిచ్చ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11.

కోటగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంస్కరణ వాది స్త్రీ అభివృద్ధికి బాలికల విద్యా కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని కొనియాడారు. అనంతరం ఆయనకు ఆరోగ్య సిబ్బంది శాలువాతో పూల మాల వేసి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ వార్డు మెంబర్లు ఆరోగ్య సూపర్వైజర్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి , ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి,)

ప్రముఖ సంఘా సంస్కార్త మరియు సామజిక విప్లవ జ్యోతి మహాత్మా జ్యోతి భా పూలే వర్ధంతి సందర్బంగా కామారెడ్డి పట్టణంలోనిమున్సిపాల్ ఆవరణలో మహాత్మా జ్యోతి భా పూలే విగ్రహానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, అడిషనల్ కలెక్టర్ విక్టర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మి , రాజు , మున్సిపాల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 11 ఏప్రిల్

యువతను మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ సునీతా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ డా:శివదయాలతో కలిసి మత్తుపదార్థాల చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. మత్తుపదార్ధల చికిత్స కేంద్రం పని విధానాన్ని, ల్యాబ్ లను, కౌన్సిలింగ్ ప్రదేశాన్ని, చికిత్స విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపర్డెంట్ ఛాంబర్ లో వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని, చెడు వ్యసనాలు అలవాటు పడిన వారిని తక్షణమే చికిత్స అందించి, సాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దాలని వైద్యులకు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు బానిసైతే జీవితాలు చీకటి మార్గం వైపు పయనిస్తాయని, అలాంటి చెడు దారిని ఎన్నుకోకుండా యువత సన్మార్గం వైపు ప్రయాణించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రం, షీల్డ్ ను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ మహేష్ వైద్యాధికారులు , వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి!

-ప్రిన్సిపాల్ రాజారెడ్డి




కామారెడ్డి, ఏప్రిల్11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశం పొందడానికి అప్లికేషన్ చేసుకున్న విద్యార్థులు ఈనెల 10వ తేదీ నుండి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు.ఆరవ తరగతి విద్యార్థులకు పరీక్ష 19 ఏప్రిల్ 2026 రోజున ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందని అలాగే ఖాళీగా ఉన్న సీట్లకు అప్లై చేసుకున్న ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు పరీక్ష జరుగుతాయని అన్నారు. అప్లికేషన్ చేసుకున్న ప్రతి విద్యార్థి పరీక్షకు హాజరై మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఆదర్శ పాఠశాలలో ప్రవేశం పొందాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను www.tgms.telangana.gov.in అనే వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు.

## దోసెలగూడెంలో తాగునీటి సమస్య లేదు

-ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ సిహెచ్ ప్రేమ్ చందర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం దోసల గూడెం కానివాసులు తాగునీరు రావడం లేదంటూ కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేయడంతో శనివారం రోజున ఆర్ బ్ల్యూఎస్ ఏ ఈ సిహెచ్ ప్రేమ్ చందర్ దోసలగూడెం కాలనీని పర్యవేక్షించారు దోసలగూడెంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేదని కాలనీకి సరిపడా మంచినీరు పుష్కలంగా ఉన్నాయని ఈ వేసవికాలంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని కాలనీవాసులకు సూచించారు ఈ పర్యవేక్షణలో ఆయన వెంట స్థానిక వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు కాంగ్రెస్ నాయకులు గొల్ల నిశాంత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




దేవరుప్పుల, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో శనివారం మాహత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పాండు కృష్ణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సమాజ సేవ గురించి కొనియాడారు. పూలే కుల వివక్ష నిర్మూలనకు చేసిన కృషిని గుర్తు చేశారు. వితంతు వివాహాలు ప్రోత్సాహం గురించి, ఆడపిల్లల విద్య ప్రోత్సాహం గురించి సమాజంలో అందరూ సమానం అనే విషయం గురించి, ఆయన స్థాపించిన సత్యశోధక్ అనే సంస్థ గురించి అనేక విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల తహసిల్ కార్యాలయంలో ఆర్ ఐ రాజు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషణ -- ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

ఇల్లంతకుంట ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక




ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలో కులం పేరుతో దూషించి, బెదిరింపులకు పాల్పడిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... భూత్కురి ఆంజనేయులు అనే వ్యక్తి 02.04.2026 ఉదయం 7 గంటల సమయంలో తన ఇంటి వద్ద ఉండగా, పక్కనే స్థలం కలిగిన పిల్లి భాగ్య, పిల్లి నర్సయ్య, మామిండ్ల ఐలయ్య అనే వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చి కులం పేరుతో దూషిస్తూ తిట్టి, బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయం

-అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణపత్రిక)ఏప్రిల్11



మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయమని అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలని, అణగారిన వర్గాలకు విద్యను అందించాలనే లక్ష్యంతో బాలికల కోసం మొదటి పాఠశాలను పూణేలో ఏర్పాటు చేశారని తెలిపారు. నేటి యువత మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# 8 కోట్ల 90 లక్షలతో ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి

-కామారెడ్డిని క్రీడల హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వ అడుగులు

-రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి ,ఏప్రిల్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణాన్ని క్రీడల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి పనులను, ప్రతిపాదిత ఇండోర్ స్టేడియం స్థలాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం అధికారులతో కలిసి పరిశీలించి పనులను ప్రారంభించారు. ఇందిరాగాంధీ స్టేడియం ఆధునీకరణ పనులను అధికారులు సమక్షంలో పరిశీలించిన షబ్బీర్ అలీ పనులు నాణ్యతతో వేగవంతంగా చేపట్టాలని సూచించారు. రూ. 8.90 కోట్లతో ఆధునీకరణ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ. 8 కోట్ల 90 లక్షలను కేటాయించిందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కామారెడ్డి క్రీడా రంగంలో విశిష్ట స్థానం సంపాదించనుందని పేర్కొన్నారు. స్టేడియంలో ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాల రన్నింగ్ ట్రాక్ ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ విశాలమైన గ్యాలరీలుఅత్యాధునిక ఇండోర్ స్టేడియం ఆధునిక జిమ్ రైఫిల్ షూటింగ్ రేంజ్ వాలీబాల్ కోర్టు టెన్నిస్



కోర్టు టేబుల్ టెన్నిస్ సదుపాయాలు ముఖ్యమంత్రితో చర్చించి భవిష్యత్తులో స్విమ్మింగ్ పూల్ నిర్మాణాన్ని కూడా చేపడతామని షబ్బీర్ అలీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు క్రీడలను విస్మరించాయి. కానీ మన కాంగ్రెస్ ప్రభుత్వం యువత ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది. గ్రామీణ క్రీడాకారులు ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై మెరవడం మా లక్ష్యం. అదేవిధంగా రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నిధుల మంజూరు ప్రక్రియ పూర్తయింది.పనులు ఈరోజు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. స్టేడియం పూర్తయిన తరువాత ఇతర జిల్లాల నుంచి క్రీడాకారులు శిక్షణ పొందేందుకు రావడమే కాకుండా, జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించే అవకాశాలు కూడా ఏర్పడనున్నాయి. కాంగ్రెస్



ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా తెలియజేస్తున్నాము. కామారెడ్డి పట్టణ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ స్టేడియం రూపురేఖలు మారనున్నాయనే వార్తతో స్థానిక క్రీడాకారులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ జిల్లాలో క్రీడా వికాసానికి నూతన దిశను నిర్దేశించనుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమాశ్రీనివాస్, పండ్ల రాజు, గూడెం శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, భీమ్ రెడ్డి, నౌసిలాల్, పాత రాజు, లక్ష్మీ రాజా గౌడ్, ఐరేనీ సందీప్, కారంగుల అశోక్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

కామారెడ్డి, ఏప్రిల్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణజన సమితి కామారెడ్డి జిల్లాఅధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయం వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 లో పూణేలోని మాలి కుటుంబంలో జన్మించాడు. జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త ఆలోచనపరుడు సామాజిక కార్య కర్త బడుగు బలహీన వర్గాల అభ్యుదయం కోసం ఎంతో పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ నీ 1873లో స్థాపించాడు ఈ సమాజం యొక్క ప్రాథమిక ఉద్ఘటన సత్య అన్వేషణ సత్య శోధక్ సమాజ్ కుల సమానత్వాన్ని ప్రచారం చేసింది సామాజిక న్యాయం అట్టడుగు ప్రజల మానవ హక్కులను కాపాడేందుకు అంకితం చేయబడింది. జ్యోతిరావు పూలే అంటరానితనం నిర్మూలించడానికి మహిళ అభ్యున్నతికి కృషి చేశాడు. జ్యోతిరావు పూలే బలహీన వర్గాల స్త్రీల పట్ల చూపుతున్న వివక్షతకు మరియు కార్మికుల కష్టాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాడు సమాజం పురోగించాలంటే మహిళలు విద్యావంతులు కావాలని అనేవాడు ఇలా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ పూణేలో



మహిళల కోసం మొట్టమొదటి విద్యాలయం ప్రారంభించి అందులో వితంతు మహిళలకు ప్రత్యేక వసతులు కల్పించి విద్యను అందించాడు ప్రతి ఇంట్లో మహిళలు చదువుకుంటే కుటుంబంతోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని గట్టిగా విశ్వసించే వ్యక్తి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే గారికి విద్యను నేర్పించి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనది. జ్యోతిరావు పూలే దంపతులు వివక్షకు గురైన మహిళలను బాల్య వితంతువులను చేరదీసి వాళ్లకు విద్యాబుద్ధులు నేర్పిన మహోన్నత వ్యక్తులు ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళు న్నారంటే పూలే దంపతుల స్ఫూర్తి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఆలోచన విధానాన్ని అమలు అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పుల్ సింగ్ రాజ్ బీసీ ఎస్టీ ఎస్సీ శివ రాములు గణేష్ నాయక్ రాజు మంగలి రమేష్ వినోద్ రాజయ్య విజయ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం డి అడిక్షన్ సెంటర్

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, ఏప్రిల్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

డ్రగ్స్ రహిత సమాజం కోసమే జిల్లా ఆస్పత్రుల్లో ప్రభుత్వం డీ అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం కామారెడ్డి జీజీహెచ్లో నూతనంగా ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కేంద్రాన్ని ఎస్పీ ప్రారంభించారు. డ్రగ్స్ నిర్మూలనకు ఈగల్ టీం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమద్యం, ఇతర మత్తుపదార్థాలకు బానిసలైన వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి, వారిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి ఈ కేంద్రం ఎంతో దోహదపడుతుందన్నారు. భవిష్యత్ తరాలకు డ్రగ్స్ లేని స్వచ్ఛమైన సమాజాన్ని అందించడమే ప్రభుత్వం, పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలో అమలువుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రజలకు



ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి మహమ్మారుల వల్ల కేవలం తీసుకునే వారే కాకుండా, సమాజం మొత్తం ప్రభావితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో భద్రత కరువవుతోందని పేర్కొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖులు అధ్యక్షులను కలిసిన కామారెడ్డి వాసులు

కామారెడ్డి, ఏప్రిల్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా ని కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాస శ్రీనివాస్ రావు , కామారెడ్డి పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ , శెనిశెట్టి గౌరీశంకర్ , ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంచర్ల లింగం , శెనిశెట్టి శ్రీనివాస్ , కొండ బైరెయ్య , గోవింద్ భాస్కర్ , వలపిశెట్టి లక్ష్మీరాజం , అతిమాముల రమేష్ గజవాడ నాగరాజు దానరపు రాజలింగం ఉప్పల హరిధర్ , ముప్పారపు ఆనంద్ , వలపిశెట్టి భాస్కర్ , శ్రీకాంత్ తదితర ఆర్యవైశ్య మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కి ఘనంగా శాలువాతో సన్మానం చేయబడింది. అలాగే పట్టణ ఆర్యవైశ్య



సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ పట్టణ సంఘం తరపున ప్రత్యేకంగా సత్కరించి, అమ్మవారి జయంతి వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియజేసి, ఆర్యవైశ్యుల అభివృద్ధి సమాజ సేవ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-అరైవ్--అలైవ్ 2026 లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలి.**

**-దమ్మపేట ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 11)

రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్--అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కల్పించడంతోపాటు, ఇతర శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేసిన సందర్భంగా అరైవ్--అలైవ్ 2026 లో భాగంగా ఈ నెల 13 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు ఆరు రోజులు పాటు ఇతర శాఖల సమన్వయంతో దమ్మపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలకు మండల ప్రజలు, వాహనదారులు భాగస్వాములు కావాలని ఎస్.ఐ కోరారు. స్వీయ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలలో ప్రతి ఏడాది ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఎదుటి వారి ప్రాణాలతో పాటు, మన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవింగ్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాలపై ఇకపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల వివరాలు 13 వ తేదీ సోమవారం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మండలంలో అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని ప్రజలు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం. 14 వ తేదీ మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఇతర శాఖల అధికారులతో కలిసి అక్కడ మరమ్మత్తు కార్యక్రమాలను చేపట్టడం. 15 వ తేదీ బుధవారం స్కూళ్ళు, కళాశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. స్కూళ్ళు, కళాశాలల బస్సుల డ్రైవర్లకు అవగాహనా సదస్సులు 16 వ తేదీ గురువారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు



చేస్తూ వారి లైసెన్సులు, యూనిఫామ్ మరియు ఇతరత్రా తనిఖీలు నిర్వహించడం. 17 వ తేదీ శుక్రవారం యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో చేయవలసిన ప్రథమ చికిత్స, స్పందించాల్సిన తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. 18 వ తేదీ శనివారం ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించిన వాహనదారులకు జరిమానా లను విధించడం, ఆపై వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల నిర్వహణ. మండల వ్యాప్తంగా ఆరు రోజుల పాటు ఇతర శాఖల సమన్వయంతో యువత, ప్రజలు, వాహనదారులను చైతన్యపరిచే ఇట్టి కార్యక్రమాలకు పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్.ఐ కోరారు.

# కామారెడ్డి " గోపా " సన్నాహక సమావేశం సక్సెస్

కామారెడ్డి, ఏప్రిల్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ("గోపా") రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం లయోలా హైస్కూల్, కామారెడ్డి పట్టణంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లాకు చెందిన 25 మంది " గోపా " సభ్యులు హాజరైనారు . హాజరైన సభ్యులు మాట్లాడుతూ, ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా అవిరల కృషి చేస్తూ గౌడ జాతిని ఏకం చేయాలనే ధృడ సంకల్పంతో 1975 లో స్థాపించబడిన రాజకీయేతర గొప్ప వేదిక అయిన " గోపా " మన జిల్లా లో కూడా వెంటనే ఏర్పాటు చేయాలని సమావేశానికి వచ్చిన అందరూ ముక్త కంఠంతో తీర్మానం చేశారు.సమావేశానికి హాజరైన అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ సభ్యులు అందరు కూడా వెంటనే సభ్యత్వం తీసుకోవడం జరిగినది. వచ్చే 20 ఏప్రిల్ సోమవారం సాయంత్రం 5 గంటలకు మరో మీటింగ్ ఏర్పాటు చేయడానికి తీర్మానం చేసి అట్టి మీటింగ్ కి జిల్లా లో ఉన్న అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ ఎక్కువ సంఖ్యలో పాల్గొనే విధంగా ప్రతీ సభ్యుడు కృషి చేయాలని తీర్మానం చేయడం జరిగినది. ఈ మావేశానికి రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్ హాజరై" గోపా " సభ్యత్వ వివరాలతో పాటు పూర్వం " గోపా " ద్వారా చేసిన పలు కార్యక్రమాలను వివరించడం జరిగినది. భవిష్యత్తులో చేబట్టబోయే కార్యక్రమాల ప్రణాళికలలో భాగంగా వచ్చే డిసెంబర్ 31 లోగా 2 లక్షల




మెంబర్షిప్ పూర్తి చేసి అర్హత ఉన్న ప్రతీ గౌడ్ ని ఈ వేధిక లోకి తీసుకుని వచ్చి అన్ని రకాల సూచనలు, సలహాలు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ, ఆర్థికంగా, రాజకీయంగ, సామాజికంగా గౌడ్ లను ముందు వరుసలో నిలబెట్టడమే లక్ష్యం అని వివరించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రముఖ సభ్యులు రంగా వెంకటేశ్వర్లు గౌడ్, కళాలి శ్రీకాంత్ గౌడ్ , అంకన్నగారి నాగరాజ్ గౌడ్, డాక్టర్ పల్స హారీష్ గౌడ్, న్యాయవాదులు శ్రీకాంత్ గౌడ్, రాజు బాబు గౌడ్, స్వామి గౌడ్, రాజా గౌడ్,కోడిపాక నరేందర్ గౌడ్, యాదా గౌడ్, సందీప్ గౌడ్,తిరుపతి గౌడ్, నరేష్ గౌడ్, బుర్ర విజయ్ కుమార్ గౌడ్, మోతే అశోక్ గౌడ్ , ఉప్పునూతల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత సరైన దిశలో నడిచేందుకు క్రీడలు దోహదపడతాయి

రాయికల్ మండల రిపోర్టర్ ఏప్రిల్ 11(తెలంగాణ ప్రతిక):

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే దాగి ఉందని ఆ యువత సరైన దిశలో నడవాలంటే క్రీడలు అత్యంత అవసరమని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మున్సిపల్ 11వ వార్డ్ కౌన్సిలర్ పురె శ్రీధర్ అన్నారు.మహాత్మ జ్యోతిరావ్ బాపూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆవరణలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాయికల్ శాఖ నిర్వహిస్తున్న మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను జ్యోతిరావు బాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి,విద్యార్థులు మొబైల్ ఫోన్ వ్యసనానికి అలవాటు కాకుండా క్రీడలు ఉపయోగపడతాయన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలకు పునాది వేస్తాయి" అని పేర్కొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు గుర్రం రత్నాకర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తి గా తీసుకోవాలని అన్నారు. మైదానంలో చెమటోడ్చే యువతే జీవితంలో విజయం సాధిస్తారని అన్నారు. ప్రధానకార్యదర్శి మారంపెల్లి సాయికుమార్ మాట్లాడుతూ క్రీడల వైపు మళ్లిన యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాదు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు-ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో



పోటీ పడటమే అసలైన విజయమని సూచించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు పురె శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల నిర్వహణ కు సహాయ సహకారాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాపురపు నర్సయ్య,సందెల రాజేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు బందెల శ్రీనివాస్,పురె రమేష్ , ప్రతాప్, రాజేందర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇంటర్ ఫలితాలు,ఫెయిల్ అయితే అధై ర్య పడవద్దు

**-లెక్చరర్ ఉమాశేశారావు వైద్య**

కామారెడ్డి ,ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఫలితాలు చూసి కంగారు పడవద్దు నేడుతెలంగాణ ఇంటర్ ఫలితాలు ప్రకటించబడుచున్నాయి అయితే ఏమిటి అనే ప్రశ్న ఉదయించవచ్చు .సాధారణంగా ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు టీనేజ్ వయస్సు గల వారు ,తొందరగా ఉద్రేకానికి లోనే అయ్యే అవకాశం,కొన్ని సందర్భాల్లో తీవ్ర నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తల్లిదండ్రులు, సమాజం దీని పట్ల జాగ్రత్తగా ఉండాలి. కొందరు తల్లి దండ్రులు మార్కులు తక్కువ వచ్చాయని,లక్షలుపోసి చదివించిన ప్రభుత్వ కాలేజీలో చదివి న విదార్థికి ఎక్కువ వచ్చాయి అని సూటి పోటీ మాటలతో హేళనగా మాట్లాడుతూ నిందిస్తారు. మానసికంగా. బలహీనంగా. ఉన్నావా రు ఆత్మహత్యలకు పాల్పడతారు. ప్రతి సంత్సరం మన ప్రాణ నష్టాన్ని పదుల సంఖ్యలో చూస్తున్నాం. 9లక్షల పై చిలుకు పరీక్షలు రాసే విద్యార్థులు నిద్రాహారాలు మని ఫలితాలకోసం వేచి చూస్తారు. ఇంకో పక్క కార్పొరేట్ కాలేజీలు లక్షలు పెట్టి ప్రచార ప్రకటనలు ఇస్తూ వేయి మందిలో నాలుగురికి వచ్చే ఫలితాలను చెవుల్లో ధ్వనింప చేసి భవిష్యత్తు వ్యాపారం కొరకు తల్లిదండ్రులను గొర్రెలుగా మారుస్తారు ఈ ప్రభావం బలహీనమైన విద్యార్థుల పైపడుతుంది ఆత్మహత్యలకు ప్రేరణగా నిలుస్తుంది. తల్లిదండ్రులు, సమాజం ఒక్కపిల్లడి ప్రాణం పోయిన మనం తిరిగి తీసుకురాలేము. అందుకే విద్యార్థులు ఇంటర్ జీవితం కాదు ,ఇంటర్ ఒక పరీక్ష మాత్రమే. ఒక్క అపజయం విజయానికి నాంది. జీవితం లో చాల మంది పది,ఇంటర్ లో తప్పిన విద్యార్థులు ఈ రోజు అత్యున్నత స్థానం లో ఉన్నారు. ఒక చిన్న ఉదాహరణ మీకు ఇస్తాను కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం మారుమూల గ్రామం దేవాయ పల్లి కి చెందిన పైడి ఎల్లారెడ్డి ఈ రోజు ప్రపంచ ప్రసిద్ధి చెందిన టోక్యో యూనివర్సిటీ ప్రొఫెసర్ గా పనిచేస్తూ సఫోల ఫార్మా ద్వారా తెలంగాణ రాష్ట్రం లోదిగ్గజ పారిశ్రామిక వేత్తగా ఉన్నారు ఆయన కూడా ఒక్కప్పుడు ఎస్ ఎస్ సి ఫెయిల్ అయిన విద్యార్థి,ప్రపంచ గణిత మేధావి ఆంగ్లం లో ఫెయిల్ అయిన ఆయన ప్రపంచ గుర్తింపు పొందాడు. సమాజం లో.ఒక్కప్పుడు.ఫెయిల్ అయ్యి.మంచి మంచి స్థానాల్లో ఉన్నవారు కోకొల్లలు అందుకే టీనేజీ పిల్లల్లో ఆత్మవిశ్వాసం సడలించకుండా ,ఫలితాలు కింది మీదఅయిన జీవితం లో కోల్పోయేది ఏమి లేదు అని,బలహీనంగా కనబడుతున్న పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.చదువు ఒక.మార్గం చదువు మొత్తం జీవితం కాదు అనే విషయం మర్చిపోవద్దు.

# కోటగిరిలో హెల్త్ క్యాంప్ శిబిరం



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11 .

కోటగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు బీపీ షుగర్ 30 సంవత్సరాలు లోపు ఉన్న యువతీ యువకులకు చెకప్ చేయడం జరిగిందని ఆరోగ్య సూపర్వైజర్ తెలిపారు.చెకప్ అయిన అనంతరం యువతి యువకుల పేర్లను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు బీపీ షుగర్ టాబ్లెట్స్ ను ఉచితంగా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ వార్డు మెంబర్లు బిఆర్ఎస్ నాయకుడు నజీర్ అధికారులు హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎంలు ప్రమీల లలిత ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తఫానగర్ లో ఉచితంగా కంటి పరీక్షలు

**-అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ డాక్టర్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యం లో ముస్తఫానగర్ గ్రామంలో 40 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు పరీక్షలు చేయించుకున్న కొందరికి ఆపరేషన్ నిమిత్తం జిల్లా హాస్పిటల్ సంప్రదించాలని సూచించారు.

# నీడ లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లే అండగా ప్రభుత్వం అందిస్తోంది



కామారెడ్డి ,ఏప్రిల్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంసంగమేశ్వర్ గ్రామంలో ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరై నిర్మించుకున్న కొమ్ము భారతమ్మ శనివారంనూతన గృహప్రవేశం చేయడం జరిగింది. వారికి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరఫున నూతన వస్త్రాలు అందివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లె రామస్వామి గౌడ్, మండల మాజీ వైస్ ఎంపీపీ పుట్ట బాపురెడ్డి గ్రామ అధ్యక్షులు నాయిని ప్రభాకర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు నీల నర్సింలు సడుగు సిద్ధరాములు శీల అశోక్ బట్టసేనాపతి బట్ట గంగయ్య చాకలి రాము బట్టా మనోహర్ విజయ్ కొమ్ము దశరథం నీలపోషవ్వ బట్ట స్వామి బట్ట చంద్రబాబు సడుగు ముత్తయ్య బట్ట స్వామి బట్ట యెల్లం పాల్గొన్నారు.

# అడబిడ్డల భద్రత కోసం - నిఘా నేత్రాల ఏర్పాటు

**-గోవిందాపురం గ్రామ పంచాయతీ యువ మహిళ సర్పంచ్ ఇర్ప రనిత ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్11.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, గోవిందాపురం గ్రామ పంచాయతీ యువ మహిళా సర్పంచ్ ఇర్ప రనిత, తన గ్రామ భద్రతపై చెరగని ముద్ర వేస్తున్నారు. "గ్రామాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సర్పంచ్ లదే" అని చాటిచెబుతూ.. సబ్ ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్ సహకారంతో, గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ?ఒక యువ నాయకురాలిగా సాంకేతికతను వాడుకుంటూ, గ్రామ ఆడబిడ్డలకు, ప్రజలకు భరోసా కల్పించడంలో ఆమె చూపిస్తున్న చొరవ అదర్శనీయం. ఈ డిజిటల్ కళ్లతో గోవిందాపురం ఇప్పుడు మరింత సురక్షితంగా మారిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# ‘పెద్ది’ పై క్రేజీ అప్‌డేట్.. ఫుల్ స్వింగ్‌లో పనులు!

ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం ‘పెద్ది’. ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఒక కీలక అప్‌డేట్‌ను సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు పంచుకున్నారు. సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ప్రస్తుతం కలర్ గ్రేడింగ్ పనులు ఫుల్ స్వింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రత్నవేలు తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో కొన్ని ఫొటోలను షేర్ చేశారు. “పెద్ది కలర్ గ్రేడింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి“ అని పోస్ట్ చేశారు. గతంలో కూడా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల గురించి మాట్లాడుతూ.. “పగలు షూట్ చేయడం, రాత్రిపూట గ్రేడింగ్ చేయడం. తీరికలేని రోజులు, నిద్రలేని రాత్రులు.. ఇదంతా పెద్ద స్క్రీన్ కోసమే“ అంటూ సినిమాపై తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే... ఇటీవలే రామ్ చరణ్ స్వయంగా సినిమా షూటింగ్ పై స్పష్టతనిచ్చారు. ‘పెద్ది’ సినిమా టాకీ పార్ట్ మొత్తం పూర్తయిందని, కేవలం ఒకే ఒక్క పాట చిత్రీకరణ మిగిలి ఉందని ఆయన వెల్లడించారు. ‘రాక్షస’ చిత్ర బృందం ‘పెద్ది’ సెట్స్‌ను సందర్శించినప్పుడు చరణ్ ఈ వివరాలు పంచుకున్నారు. ఇటీవల రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ‘పెద్ది పెహెల్వాన్ గ్లింప్స్‘ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. గతంలో విడుదలైన ఓ వీడియోలో చరణ్ క్రికెట్ బ్యాట్‌తో కనిపించగా, ఈ గ్లింప్స్‌లో మాత్రం పహెల్వాన్‌గా పూర్తి భిన్నమైన, పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. “కుస్తీ అనేది బ్యాట్ పట్టుకుని బంతిని ఎదుర్కొనే ఆట కాదు.. ప్రాణాలను పణంగా పెట్టి చావును ఎదిరించే ఆట“ అనే డైలాగ్‌తో మొదలైన ఈ గ్లింప్స్‌లో కఠినమైన సాధన చేస్తూ, దృఢమైన శరీరంతో చరణ్ కనిపించారు. భారీ అంచనాల నడుమ రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఓటీటీలోకి వస్తున్న ‘ఉస్తాద్ భగత్ సింగ్‘.. స్ట్రీమింగ్ తేదీ ఖరారు

ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మాస్ డైరెక్టర్ హరీశ్ శంకర్ కలయికలో రూపొందిన భారీ చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ‘గబ్బర్ సింగ్’ వంటి సంచలన విజయం తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావడంతో విడుదల సమయంలో దీని పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. కానీ, పవన్ కల్యాణ్ మార్క్ మేనరిజమ్స్, యాక్షన్ సీక్వెన్స్ అభిమానులను అలరించాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలుగా నటించగా... దేవి శ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించారు. ఈ చిత్ర డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. ఏప్రిల్ 16 నుంచి ‘ఉస్తాద్ భగత్ సింగ్’ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఏకకాలంలో స్ట్రీమింగ్ కానుండటం విశేషం. థియేటర్లలో ఈ సినిమాను వీక్షించే అవకాశం కోల్పోయిన పవన్ అభిమానులు, ఇప్పుడు పాన్- ఇండియా స్థాయిలో తమకు నచ్చిన భాషలో ఓటీటీలో చూసే వెసులు బాటు లభించింది. వెండితెర పై ఫలితం ఎలా ఉన్నా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో మాత్రం ఉస్తాద్ తన జోరు చూపిస్తాడని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# నా ప్రతిష్ఠను దెబ్బ తీసేందుకే అసత్య ప్రచారం చేస్తున్నారు: మంగ్లీ

ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సినీ గాయని మంగ్లీ చుట్టూ ముసురుకున్న ఆర్థిక వివాదం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. మైక్రో ఫైనాన్స్ పేరుతో పది కోట్ల రూపాయల మేర మోసం చేశారంటూ న్యాయవాది సుబ్బారావు చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ అసత్య ప్రచారానికి తెరలేపారని మంగ్లీ మండిపడ్డారు. లాయర్ సుబ్బారావు తనపై ఫిర్యాదు చేయడానికి ముందే, తానే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేశానని ఆమె వెల్లడించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నోట్ల కట్టల దృశ్యాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఆ డబ్బు తనది కాదని ఆమె స్పష్టం చేశారు. ఒక మహిళగా, కళాకారిణిగా సమాజంలో తనకున్న గుర్తింపును హననం చేసేలా జరుగుతున్న ఈ కుట్రపై చట్టపరంగా పోరాడతానని మంగ్లీ హెచ్చరించారు. తన వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ఆమె కోరారు. కాగా, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగ్లీ, ఆమె సోదరుడితో పాటు మరికొందరిపై న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వారి నుంచి ప్రాణహాని ఉందని ఆయన పేర్కొనడంతో పోలీసులు ఇప్పటికే బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొడుతూ మంగ్లీ ఎదురుదాడికి దిగడంతో ఈ వివాదం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## చెన్నైలో రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు

ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర నటుల ఇళ్లలో బాంబులు పెట్టినట్లు వచ్చిన సందేశం చెన్నై నగరాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి ఈరోజు అందిన ఒక బెదిరింపు ఈమెయిల్ పోలీసు యంత్రాంగానికి ముచ్చెమటలు పట్టించింది. పోయెస్ గార్డెన్‌లోని సూపర్ స్టార్ రజనీకాంత్ నివాసం, అల్వార్‌పేటలో ఉన్న హీరో ధనుష్ ఇళ్లలో బాంబులు అమర్చామని, అవి ఏ క్షణమైనా పేలవచ్చని ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. ఈ సమాచారం బయటకు రావడంతో ఒక్కసారిగా తమిళనాట అభిమానుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి రంగంలోకి దిగారు. ఇద్దరు నటుల నివాసాల వద్దకు చేరుకున్న భద్రతా దళాలు సుమారు గంటన్నర పాటు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించాయి. ఇంటి లోపల, గార్డెన్ ప్రాంతం, పరిసరాల్లో అణువణువూ గాలించినా ఎక్కడా ఎటువంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభించలేదు. చివరకు అది ఒక ‘ఫేక్ మెయిల్‘ అని అధికారులు నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే ఎవరో ఆకతాయిలు ఈ పనికి ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. గతంలోనూ విజయ్, అజిత్ వంటి ప్రముఖుల ఇళ్లకు ఇలాంటి బెదిరింపులు ఎదురైన సందర్భాలు ఉన్నప్పటికీ, ఈసారి నేరుగా డీజీపీ కార్యాలయానికే మెయిల్ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈమెయిల్ పంపిన వ్యక్తి ఎవరు? ఏ ఐపీ అడ్రస్ ద్వారా ఈ మెయిల్ పంపారనే కోణంలో సైబర్ క్రైమ్ విభాగం ఆరా తీస్తోంది. తప్పుడు సమాచారంతో ప్రజలను, పోలీసు యంత్రాంగాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా రజనీకాంత్, ధనుష్ నివాసాల వద్ద అదనపు భద్రతను ఏర్పాటు చేశారు.

## ‘డెకాయిట్‘ తొలి రోజు కలెక్షన్ల రికార్డ్... అడివి శేష్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్




ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

యంగ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ‘డెకాయిట్‘ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనమైన ఆరంభాన్ని అందుకుంది. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా, తొలిరోజు రూ.15 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ అధికారికంగా ప్రకటించింది. ఈ వసూళ్లతో ‘డెకాయిట్‘ అడివి శేష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచి రికార్డు సృష్టించింది.ముఖ్యంగా నార్త్ అమెరికాలో ఈ చిత్రం మొదటి రోజే 5.75 లక్షల డాలర్లకు పైగా వసూలు చేసి సత్తా చాటింది. షనీల్ డియో దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌ను తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందనతో ఈ చిత్రం సాలిడ్ ఓపెనింగ్స్‌ను నమోదు చేసింది. వారాంతంలో వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ‘ది ప్యారడైజ్‘ నుంచి హీరోయిన్ ఫస్ట్ లుక్.. రెట్రో లుక్‌లో కయాదు లోహర్ అదుర్స్!

ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ డ్రామా ‘ది ప్యారడైజ్‘. ఈ సినిమా నుంచి చిత్ర బృందం ఓ ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కయాదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో కయాదు సరికొత్త రెట్రో లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. ‘దసరా‘ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ‘ది ప్యారడైజ్‘ పై ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలకు తగ్గట్టే మేకర్స్ సినిమాను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా విడుదలైన హీరోయిన్ ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రానికి తమిళ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండటం మరో ప్రధాన ఆకర్షణ. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది.




Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143